# నకిలీ మద్యాన్ని అరికట్టండి ప్రజల ప్రాణాలు కాపాడండి.






**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం కందుకూరు నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ అధికారికి నకిలీ మద్యాన్ని అరికట్టాలని వినతిపత్రం అందజేసారు .ఈ సందర్భంగా మహిళా నాయకురాలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల బట్టబయలైన నకిలీ మద్యం తయారీ,సరఫరా చూస్తే చాలా ఆందోళన కలుగుతుంది. క్రమంగా సాగుతున్న ఈ దందా రాష్ట్రంలో పలుచోట్ల కనిపిస్తున్నాయి. కేవలం స్పిరిట్ రసాయనాలతో తయారుచేసిన నకిలీ మద్యాన్ని పాపులర్ బ్రాండ్లను తలపించేలా బాటిల్లపై నకిలీ లేబుల్స్ అంటించి సరఫరా చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా నెల్లూరు, విజయవాడ, ఏలూరు పాలకొల్లు పరవాడ తదితర ప్రాంతాల్లో సైతం నకిలీ మద్యం పట్టుబడింది. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దాదాపు 421 మంది నకిలీ కల్తీ మద్యం వల్ల మరణించినట్లు వార్తాపత్రికల ద్వారా కూడా తెలిసింది. గత ప్రభుత్వంలో పారదర్శకంగా లిక్కర్ విధానం అమలైంది. ప్రభుత్వం స్వయంగా మద్యం దుకాణాలను నడిపింది. మద్యం విక్రయ వేళలు తగ్గించడమే కాకుండా, షాపులను దాదాపు మూడో వంతు తగ్గించడం జరిగింది. పర్మిట్ రూములతో పాటు బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడగానే గత ప్రభుత్వ మద్యం విధానాలు రద్దు చేశారు. వైన్ షాపులు పెంచడమే కాకుండా ప్రైవేటు వారికి అప్పగించారు. పర్మిట్ రూములను అనుమతించారు. మారుమూల గ్రామాల్లో సైతం అన్నిచోట్ల బెల్టు షాపులు ఏర్పాటయ్యాయి. కేవలం కూటమి పెద్దలు ఆయా పార్టీల నేతల చేతుల్లోపడి మద్యం మాఫియా తయారయ్యింది. ఇంత జరుగుతున్నా చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్రపోతుంది నకిలీ మద్యం వలన పేద ప్రజల ప్రాణాలు హరించకు పోతున్నాయని అన్నారు. వెంటనే రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యం వ్యాపారాన్ని అరికట్టకపోతే మహిళలందరూ మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కందుకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం అందించారు ముందుగా కార్యాలయం ప్రధాన గేటు వద్ద నకిలీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. తంబలపల్లి నకిలీ మద్యం దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు తుళ్లూరి ఆదిలక్ష్మి,అంగన్వాడి నియోజకవర్గ అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి, కందుకూరు టౌన్ మహిళ అధ్యక్షురాలు వసంత లక్ష్మీ,తన్నీరు ధరణి , జంపని అనురాధ, లక్ష్మి, ఆదామ్ బీబి,మల్లికా,సుందరమ్మ, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, ,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బిల్లా రమణయ్య, రాష్ట్ర కల్చరల్ వింగ్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్, కందుకూరు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యారమాల నాగభూషణం, కందుకూరు పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, పట్టణ ఉపాధ్యక్షులు యడ్ల మాధవరెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, జిల్లా బీసీ సెల్ కార్యనిర్వహణ సభ్యులు చింతలపూడి సురేష్ బాబు, కందుకూరు నియోజకవర్గం డాక్టర్ విభాగం అధ్యక్షులు చింతలపూడి సుధాకర్ ,జిల్లా బీసీ సెల్ కార్యనిర్వహణ సభ్యులు నగల్ల నారయ్య,షేక్ రహీం , జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు,రావూరి శ్రీను,కానాల శివప్రసాద్, సుందర్ రావు, వికలాంగుల జిల్లా కార్యదర్శి మల్లె బోయిన శివకృష్ణ పాల్గొన్నారు.

# మత్స్య కారుల ఉద్యమానికి కరేడు రైతుల మద్దతు

**- రైతు ఉద్యమ నేత శ్రీనివాసులు**

**ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామ ప్రజల ఉద్యమానికి నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామ రైతులు మద్దతు ఇస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బల్క్ డ్రగ్ పార్కు వద్దంటూ ఉద్యమం చేస్తున్న మత్స్యకారులకు రైతులకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సోమవారం కరేడు గ్రామంలో గ్రామస్తుల సమావేశమై తెలిపారు. అలాగే ఉద్యమానికి మద్దతు ఇవ్వటానికి రాజయ్యపేట గ్రామానికి వెళుతున్న భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ని హోటల్ నుండి బయటికి రాకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఎక్కడ రైతులు ఉద్యమం చేస్తున్న అక్కడికి వెళ్లి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్న రామచంద్ర యాదవ్ ని అడుగడుగున పోలీసు వారు అడ్డుపడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని రైతులు తెలిపారు. గతంలో మా కరేడు గ్రామానికి వచ్చి రైతులకు రైతు కూలీలకు మద్దతుగా హైవేని దిగ్బంధం చేస్తూ మా సమస్యను రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా వ్యవహరించిన రామచంద్ర యాదవ్ కి మేము ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే ప్రస్తుత రాజయ్యపేట గ్రామ మత్స్యకారులు చేస్తున్న ఉద్యమానికి రామచంద్ర యాదవ్ మద్దతు ఇచ్చి రైతులకు న్యాయం జరగాలని ధర్నా కార్యక్రమంలో పాల్గొని రైతులకు మద్దతు ఇవ్వటానికి హైకోర్టు ద్వారా ఆర్డర్ తీసుకువచ్చిన పోలీస్ అధికారులు హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయటమేనని కరేడు గ్రామ రైతులు అన్నారు. త్వరలో మా గ్రామం నుండి రైతులను రాజయ్యపేట ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి ఆ గ్రామానికి పోతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూములను బడా పారిశ్రామికవేత్తలకు వేల ఎకరాలను కట్టబెడుతూ రైతులను రైతు కూలీలను రోడ్డుపాలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడి రైతులను నట్టేట ముంచే కార్యక్రమం చేపడుతుంటే పవన్ కళ్యాణ్ గానీ బిజెపి పెద్దలు గాని రైతుల పట్ల మాట్లాడకుండా మూగవారి వలె వ్యవహరించటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. త్వరలో రాష్ట్రంలో భూసేకరణకు వ్యతిరేకంగా రామచంద్ర యాదవ్ నాయకత్వంలో విజయవాడ నడిగడ్డ మీద లక్షలాది మంది రైతులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని కరేడు రైతులు తెలిపారు. రాజన్నపేట మత్స్యకారులకు మరియు రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని పోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కలికి శివారెడ్డి, మల్లవరపు శ్రీనివాసులు, బూదె రమణయ్య, చింతం వెంకటరెడ్డి, కొల్లి చిన్నకోటయ్య, చినికల వెంకయ్య, పిగిలి రమణయ్య, మస్తాన్ వలి, ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పై ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన వైసీపీ

**మాడుగుల ప్రజలకు చేరువ ప్రతినిధి**



రాష్ట్రంలో నారావారి నకిలీ మద్యం ఏరులై పారుతున్న అధికారులు స్పందించడం లేదని వైసీపీ శ్రేణులు నిరసన చేపట్టారు. మాడుగుల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి భూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన సుమారు 200 మంది వైసీపీ శ్రేణులు సోమవారం మాడుగుల ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి సిఐ ఎల్ ఉపేంద్ర కు వినతి పత్రం అందించారు. నారా కల్తీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతుందని తక్షణమే వాటిని అరికట్టి బెల్ట్ షాపులను నిరోధించి నాణ్యమైన మద్యం విక్రయించల చర్యలు తీసుకోవాలని లేకుంటే రాష్ట్రమంతా ఆందోళన చేయక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. బెల్ట్ షాపులు ఉండవని, బెల్ట్ షాపులు పెడితే చర్యలు తీసుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు లైసెన్స్ షాపులు వారు గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విక్రయిస్తున్న చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం అంతచికడం లేదన్నారు. చెప్పేవి శ్రీరంగనీతులు దూరేవి దొమ్మర గుడిసెలు అన్న సామెతకు అద్దం పట్టే విధంగా కూటమి ప్రభుత్వం తీరు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మంచినీళ్ల బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం అంతుచిక్కడం లేదన్నారు. అధికారులు తక్షణమే స్పందించి వీటిపై చర్య తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చీడికాడ కోటపాడు దేవరపల్లి వైసిపి నేతలతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఈర్లే అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

మహా టీవీ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ కృష్ణ మారెల్లా కుమారుడి ధోతి ఫంక్షన్ ఆదివారం రాత్రి హైదరాబాదులోని దస్పల్లా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చిన్నారులను ఆశీర్వదించి వారి భవిష్యత్తుకు భగవంతుడు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.



# మండలానికి 14 మంది ఉపాధ్యాయులు నియామకం

**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**



మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 14 మంది విధుల్లో చేరారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులతో భర్తీ చేసింది. దీంతో మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు నలుగురు ఉపాధ్యాయులు, తురువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇరువురు, వరాహపురం ఉన్నత పాఠశాలకు ఒకరు, చీటిగడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇరువురు, బైలపూడి ఉన్నత పాఠశాలకు ఇరువురు, కందివరం ఉన్నత పాఠశాలకు ఒకరు, అప్పలరాజు పురం ఉన్నత పాఠశాలకు ఒకరు నియమితులు కావడంతో వారు సోమవారం వీధుల్లో చేరారు, ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి 2 బి.వి.రమణ తెలిపారు

# అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం.

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో మానవ సేవే మాధవ సేవ అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా అడుగులు వేస్తూ శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కందుకూరు వాస్తవ్యులు ఇన్నమూరి వెంకటేష్, నాగ ప్రీతిక పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో విజయవాడ లోని ఆనందనిలయం అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్. ఐ.సి అండ్ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ) మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజు సందర్భంగా అనాధ వృద్దులకు ఒక పూట మంచి భోజనం ఏర్పాటు చేయటం ఎంతో పుణ్య కార్యక్రమమన్నారు.

# మండే మార్కెట్ సద్వినియోగం చేసుకోండి

**- సర్పంచ్ తాతపూడి సురేష్**


**వెలిగండ్ల ప్రజలకు చేరువ ప్రతినిధి**



ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం వారు ప్రతి సోమవారం వెలిగండ్ల మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణములో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మండే మార్కెట్ లో ఆకుకూరలు కూరగాయలు ప్రతి సోమవారం నిర్వహించటం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ ఆహార ఉత్పత్తులు తినటం వల్ల ఆరోగ్యం బాగుపడుతుంది సేంద్రీయ పద్ధతులు పండించడం వలన విషరహిత ఉత్పత్తులు తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది అందువలన ప్రజలందరూ ప్రకృతి వ్యవసాయ మండే మార్కెట్ను ఉపయోగించుకోవాల కోరుటమైనది అలాగే రైతుల కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు కాయగూరలను పండించుకోవాలని ఆహార ఉత్పత్తులు పండించుకుని తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చు భూమి సారవంతంగా ఉంటుంది ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన అధికారి ఎస్కే కాశీం కేసరి నారాయణమ్మ బి రాణి కేసరి రాజశేఖర్ పాల్గొన్నారు

# క్రీడా పోటీలలో సత్తా చాటిన టిఆర్ఆర్ కళాశాల విద్యార్థులు

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



క్రీడా పోటీల్లో టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థినిలు పి. వెంకట దీపిక (ఎం పి హెచ్ డబ్ల్యు) పి. వాణి, బాస్కెట్బాల్ అండర్ 19. క్రీడలు 2024. నవంబర్ 9 నుంచి 11 వరకు డాక్టర్ ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్ శ్రీకాకుళంలో జరుగగా, వాటిలో ఈ ఇరువురు విద్యార్థినిలు తృతీయ స్థానం సంపాదించి, మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. అదే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 68.వ పాఠశాల క్రీడలు అండర్ 19. క్రికెట్ ఛాంపియన్షిప్లో .రాష్ట్ర టీం ఎంపిక 2024 - 25 క్రికెట్ పోటీలు కృష్ణాజిల్లా స్కూల్ ఫెడరేషన్ వారు నిర్వహించారు. ఈ క్రికెట్ క్రీడలో టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎండ్లూరి అక్షయ్ కుమార్ బొబ్బా నరహరిచందలూరి ఈశ్వర్ క్రికెట్ క్రీడలో విశేష ప్రతిభను కనబరిచి సర్టిఫికెట్లు పొందారు. క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి సోమవారం ప్రత్యేకంగా ప్రశంసించి, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి అత్యవసరమన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా క్రింద ఉద్యోగాలు సునాయాసంగా పొందవచ్చునితెలిపారు. విద్య తో పాటు విద్యార్థులు క్రీడల పట్ల కూడా మక్కువ కలిగి ఉండాలని ఆయన సూచించారు.

# నకిలీ మద్యానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ








**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ నివాసం వద్ద నుండి ఒంగోలు బస్టాండ్ వద్ద గల ప్రొబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వరకూ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్ రావు కి వినతి పత్రం అందజేసిన నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు నాణ్యమైన మందు అని చెప్పి అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ నాయకులు నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ ప్రభుత్వం ద్వారా రాష్ట్రం లో మద్యం దుకాణాల్లో ఏదేచ్ఛగా అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, వేలకోట్ల సొమ్ము దండుకుంటూ టీడీపీ నాయకులు అక్రమార్జనకు తెరతీశారన్నారు, ఎన్నికల్లో చంద్రబాబు నాణ్యమైన మద్యం తక్కువ ధరకు అంటూ హామీ ఇవ్వడం అంటే అక్రమ మద్యం తయారు చేసి అమ్ముకోవడమా అని ప్రశ్నించారు. రాష్ట్రం లోని ప్రతీ పల్లెలో బెల్టు షాప్ లు వేలం జరుగుతున్న కూటమి ప్రభుత్వం చూసి చూడనట్టు ఉందని ఏద్దేవా చేశారు.. మద్యం




గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాప్‌ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలన్నారు. నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని, నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.. వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని, మద్యం షాప్‌లను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని కోరారు. బడులు, గుడులు, పబ్లిక్ ప్లేస్‌ల్లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దు చేయమని ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, గంగసాని లక్ష్మి, పులి శాంతి, తమ్మనేని సుజాత, గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి



సుబ్బయ్య, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, పాలగుల్ల మల్లికార్జున రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం, ఆవుల భాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, భువనగిరి వెంకటయ్య, రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, చింతం శ్రీనివాసులు, రామనబోయిన శ్రీనివాసులు, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, బత్తుల అంజయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, షేక్ చాంద్బాషా, షేక్ నాయబ్ రసూల్ , మద్ది తిరుపతయ్య, సాని కొమ్ము మధుసూదన్ రెడ్డి, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, పులి శ్రీనివాసులు రెడ్డి, యర్రబల్లి దేవరాజు, షేక్ రహీం భాష, సిగా కృష్ణారావు, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, దరిశి ఫణి కుమార్, కన్నేటి సుబ్బారెడ్డి, ఏలిక నారాయణ, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, బత్తుల మాలి, సంగు వెంకటేశ్వర్ రెడ్డి ,షేక్ పోలిచెల్ల రహీం, గూడూరి అనిల్ బాబు, తాతపూడి నాని, గంగవరపు జయపాల్, మల్లెల యాకోబు, శెట్టిపల్లి కొండయ్య, శ్యామల సాంబిరెడ్డి, కేతి బోయిన వెంకట కాశయ్య, పాలేటి ప్రేమ్, వడ్డే రవి, శీలం సుదర్శన్, అత్యాల ఇసాక్, ఎలిక అచ్చయ్య, శ్రీరామ శ్రీనివాసులు, మన్యం మాధవ, జొన్నలగడ్డ గోవిందయ్య, ముడియాల అనంతరెడ్డి, కోడూరి రామ సుబ్బారెడ్డి, అయిమల్ల నాగమణి, కస్తాల బేబీ, నెలకుర్తి మహేశ్వరి, షేక్ షకీల, పందిటి వెంకటలక్ష్మి, షేక్ జమీల, ఇండ్ల భాను, రాచూటి సుస్మిత, మద్దిశెట్టి భారతి, కోటమ్మ , మీనిగ రాధ, ఎడవల్లి ప్రసాద్ రెడ్డి, పచ్చ వెంకటసుబ్బయ్య చౌదరి, తమ్మనేని శివరామిరెడ్డి, భూమి రెడ్డి కొండారెడ్డి, కస్తాల బాలాజీ, షేక్ ఖాసిం వలి, షేక్ ఖాదర్ జిలాని, షేక్ రెహమాన్, పలుకూరి భాస్కర్, పాపసాని శ్రీనివాసులు రెడ్డి, కోలగాని సుబ్బయ్య, దరిశి సుబ్రహ్మణ్యం, రేగుల బాలయ్య చౌదరి, తాతపూడి రాము, పోతుల రమేష్, ఒంటిపెంట శివకృష్ణారెడ్డి, కాసుల బాల గురువయ్య, గంగవరపు జయపాల్, డబ్బు కొట్టు రవికుమార్, నాలి వెంకటేశ్వర్లు, తమ్మనేని ఉమా శంకర్ రెడ్డి, శీలం శివారెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, రుద్రపాటి సాల్మన్ రాజు, సంగటి మహేందర్ రెడ్డి, షేక్ నాగూర్ భాష, పాప బత్తిన నాగేశ్వరరావు, గోన జేమ్స్, చింతలపూడి చెంచులు, ముడియాల అనంతరెడ్డి, పాపసాని చంద్రమౌళి రెడ్డి, వంకదారి రాజా పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల నవంబర్ 3 నుండి సమ్మె బాట పట్టనున్నట్లు ఎఐటియుసి నాయకులు ఖాసింవలి అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో ఎఐటియుసి నాయకులు ఖాసింవలి మాట్లాడుతూ ఎపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఎ.ఐ.టి.యు.సి రాష్ట్ర సమితి పిలుపు మేరకు వివిధ దశలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా ఇంజనీరింగ్ సిబ్బందికి వర్క్ ఫర్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న వేతనాలు పెంచి చెల్లింపులు చేపట్టాలన్నారు. మునిసిపల్ కార్మికులు విధుల్లో మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అప్కాస్ నందు నమోదు చేసి జీతాలు చెల్లించాలన్నారు. కరోనా సమయంలో తీసుకున్న అదనపు కార్మికులను అప్కాస్ నందు నమోదు చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలన్నారు.




వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు ఆలూరి కోటయ్య, ఖాదర్ వలి, నాసర్, కిరణ్, రవి, మస్తాన్ వలి, ఇమాం హుస్సేన్, మధుబాబు పాల్గొన్నారు.

# రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకే స్మార్ట్ కార్డులు

**– ప్రభుత్వ ప్రతి చర్య రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా ఉండడం అభినందనీయం**

**– మండల టిడిపి ప్రధాన కార్యదర్శి హాజీ గౌస్**

**పామూరు ప్రజలకు చేరువ ప్రతినిధి**

రేషన్ సరఫరాలో ఇటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ ముందు జాగ్రత్తగా రేషన్ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని పామూరు మండల



టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల పరిధిలో స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఆయన స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 16,000 మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలలో బాధ్యతలు చేపట్టడం శుభపరిణామం అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణం వలన లబ్ది జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడిగుంపల నాయబ్ రసూల్, సలాం షేక్ ఖాజాముద్దీన్, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ ముబీనా మౌలాలి, షేక్ కాజా రహమతుల్లా, డీలర్ షేక్ జిలాని, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మూడేళ్లు నిండిన పిల్లల కు అంగన్వాడీ సెంటర్లో నమోదు చేయాలి.



**వలేటివారిపాలెం ప్రజలకు చేరువ ప్రతినిధి**

మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ సెంటర్లో నమోదు చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెంటు సెక్టార్ లోని కాకర్ల పాలెం గ్రామంలో సిడిపిఓ సూచనల మేరకు సూపర్వైజర్ కే సునీత పౌష్టికాహార మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు థీమ్ సున్నా నుండి మూడు సంవత్సరములకు నవ చేతన అనే నూతన కార్యక్రమం పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల కొరకు ఆదర్శిలా పి పి వన్ పిపి2 సిలబస్ ప్రదం వాళ్లు అన్ని అంగన్వాడీ సెంటర్లు ఒకే విధమైన సిలబస్ ఫాలో అయ్యే విధంగా ఇవ్వడం జరుగుతుంది . ఈ సందర్భంగా పిల్లలకు ఈసీసీఈ ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది. మూడు సంవత్సరముల నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ సెంటర్లో నమోదు చేయాలని అవగాహన కల్పించడం జరిగింది అంగన్వాడి సెంటర్లో లబ్ధిదారులందరూ గవర్నమెంట్ వారు అందించిన పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించుకోవాలని అంగన్వాడీ సర్వీసెస్ ని అందరూ వినియోగించుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ అరుణ జ్యోతి రాజ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.